స్లాట్ బుకింగ్.. స్పాట్ సెల్లింగ్



- పత్తి విక్రయానికి రైతులకు తొలగనున్న ఇబ్బందులు
- ప్రత్యేక యాప్‌ను రూపొందించిన సీసీఐ
- 'కాపాస్ కిసాన్' యాప్ ద్వారా బుకింగ్
- యాప్‌పై వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులకు శిక్షణ

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పంట అమ్ముకునే సమయంలో ఎదురవుతున్న ఇబ్బందుల నుంచి పత్తి రైతులకు ఇక విముక్తి లభించనుంది. కనీస మద్దతు ధర అందించడంతో పాటు దళారుల ప్రమే యం లేకుండా రైతులు నేరుగా పత్తి అమ్ముకు నేందుకు క్రయవిక్రయాలు పారదర్శకం గా జరి గేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) 'కాపాస్ కిసాన్' యాప్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. దీంతో ఇక నుంచి రైతులు ఈ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని పంటను అమ్ము కోవాలి. ఈ నేపథ్యంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే వ్యవసాయశాఖ అధికా రులకు ఈ యాప్‌పై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొం దిన అధికారులు రైతుల మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి పత్తి బుక్ చేసుకునే విధా నంపై అవగాహన కల్పిస్తారు. పత్తి విక్రయాలు యాప్ ద్వారానే సాగనున్నాయి.

స్లాట్ బుక్ చేసుకుంటేనే అమ్మకం

రైతులు 'కాపాస్ కిసాన్' యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి అమ్ముకో గలుగుతారు. రైతులు ఏ మిల్లులో అమ్ముకుంటారో తెలుపుతూ స్లాట్ బుక్ చేయగానే తేదీ, సమయాన్ని అధికారులు యాప్ ద్వారా సమాచారం అంది స్తారు. అదే నిర్ణీత రోజు, నిర్ణీత సమయానికి రైతు పత్తిని తీసు కెళ్లి విక్రయించుకోవచ్చు. స్లాట్ బుక్ చేసు కోకపోతే పత్తిని అమ్ముకోలేరు. రైతులు మూడు సార్లు స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్‌ను రద్దు చేసుకో కుండా పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లి విక్ర యించకపోతే ఆ రైతు పేరు బ్లాక్‌లిస్టులోకి వెళ్తుం ది. బ్లాక్‌లిస్టులో నుంచి పేరు తొలగించి, తిరిగి పత్తి అమ్ముకోవాలంటే సీసీఐ అధికారులతో ప్రత్యేక అనుమతి తీసుకొవాలి.

రూ. 8,110 మద్దతు ధర..

కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాలుకు రూ. 8,110 మద్దతు ధర ప్రకటించింది. 'కాపాస్ కిసాన్' యాప్ ద్వారా మద్దతు ధర పొందే అవకాశాన్ని కాట న్ కార్పొరేషన్ ఆఫ్ ఇం డియా కల్పించింది. స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఇతరుల స్మార్ట్‌ఫోన్ నుం చి కూడా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. రైతు

డౌన్‌లోడ్ ఇలా..

స్మార్ట్‌ఫోన్లలో గూగుల్ ప్లే స్టోర్ నుంచి కాపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాక ముందుగా రైతు పేరు, జెండర్, పుట్టిన తేది, కులం, చిరునామా, ఆధార్, ఫోన్ నంబర్, కౌలు/సొంతమా అనే వివరాలు నమోదు చేయాలి. పట్టాదారు పాస్ పుస్తకం నంబ ర్, సర్వే నంబర్, రైతుకు ఉన్న మొత్తం భూమి, ఇందులో పత్తి సాగు విస్తీర్ణం, పంట రకం వివ రాలు యాప్‌లో నిక్షిప్తం చేయాలి. రైతుకు సంబం దించిన ఆధార్‌కార్డు, పాస్‌బుక్, రైతు ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాలి.

పాస్‌బుక్ నంబరు నమోదు చేయడం ద్వారా స్లాట్ బుక్ చేసుకోవ చ్చు. 'కాపాస్ కిసాన్' యాప్‌లో రైతు పట్టాదారు పాస్‌బుక్ నంబరు, ఇతర వివరాలను నమోదు చేయగానే పంట ఎంత సాగు చేశారో వివరాలు అందులో వస్తా యి. వ్యవసాయ శాఖ ఇప్పటికే డిజిటల్ క్రాప్ సర్వే చేస్తూ పంటసాగు వివరాలు నమోదు చే స్తోంది. పంటసాగు విస్తీర్ణాన్ని బట్టి దిగుబడి లెక్కిస్తారు. ఈ యాప్ ద్వారా రైతులకు దళారుల నుంచి విముక్తి కలుగుతుంది. రైతులు నిరీక్షిం చాల్సిన బాధ తప్పుతుంది.

స్లాట్ బుక్ తప్పనిసరి..

- ఎస్ చక్రవర్తి, సీసీఐ అధికారి

రైతులు తప్పనిసరిగా కాపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తిని విక్రయించుకోగలుగుతారు. స్లాట్ బుక్ చేసు కోకపోతే పత్తిని విక్రయించలేరు. కాపాస్ కిసాన్ యాప్‌పై వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టాలి


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

సిర్పూర్(టి), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల భవనాలకు మరమ్మ తులు నిర్వహించాలని ఎమ్మెల్యే హరీష్‌బాబు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. హైదారా బాద్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మంగళవారం ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలకు మరుమ్మతులు నిర్వహించి 500 మంది విద్యార్థుల చదువులు నష్ట పోకుండా చూడాలని కోరారు. స్పందించిన మంత్రి మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు.

బోరు నుంచి ఉబికి వస్తున్న నీరు


బోరు నుంచి ఉబికి వస్తున్న నీరు

కెరమెరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భూగర్భ జలాలు పెరుగడంతో పాటు కుమరం భీం జలాశ యంలో బ్యాక్ వాటర్ ఉం డడంతో గోయగాం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న బో రు నుంచి నీరు ఉబికి వస్తోంది. మో టారు స్విచ్ ఆన్ చేయక పోయినప్పటికీ నీరు ఉబికి వస్తుండడంతో సందర్శకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. భూగర్భ జలాలు పెరుగడంతో పాటు కుమ రం భీం జలాశయంలో బ్యాక్ వాటర్ ఉండడంతో ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగాయని స్థానికులు చెబుతున్నారు.

అట్టహాసంగా అథ్లెటిక్స్ పోటీలు


రన్నింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో మంగళవారం స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలు అట్టహాసం గా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 300 మంది అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. రన్నింగ్, జంప్స్, త్రోస్, వివిధ అంశాలలో ప్రతిభ చాటారు. జిల్లా స్థాయిలో పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారిని ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని స్కూల్ గేమ్స్ సెక్రెటరీ వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఏసీఎంవో ఉద్దవ్, క్రీడల అధికారి షేకు, ఏటీడీవో చిరంజీవి, పీడీలు మీనారెడ్డి, విద్యాసాగర్, కృష్ణమూర్తి, రమేశ్, లక్ష్మణ్, సత్యనారాయణ, రాజయ్య, శారద, హరీష్, రాకేష్, బాలాజీ, యాదగిరి, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువతకు పోటీలు నిర్వహిస్తాం


మాట్లాడుతున్న ఎస్పీ కాంతిలాల్ పాటిల్

ఆసిఫాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని విద్యార్థులకు, యువతకు, ఔ త్సాహిక ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఈ నెల 21 పోలీసు ఫ్లాగ్ డే(అమర వీరుల దినోత్స వం)ను పురస్కరించుకుని పోటీలు నిర్వహిం చనున్నామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫొటోలు లేదా రోడ్డు ప్రమా దాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామా జిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్ఠలను పెం పొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ వీడియోలను రూపొందిం చాలని చెప్పారు. పోలీసులు చేసినటువంటి సేవల ఫొటోలను (10/8 సైజ్) అందిం చాలని సూచించారు. ఉత ్తమంగా ఉన్న మొదటి మూడు ఫొటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రదానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫొటోలను, వీడియోలను అక్టోబరు 23వ తారీకు లోగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఐటీ కోర్ విభా గంలో (ఐటీ కోర్ కో ఆర్డినేటర్ 9712670527) ఫొటోలు, పెన్ డ్రైవ్‌లో వేసి షాఫ్ట్ ఫిలింను అందజేయాలన్నారు. కాగా పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దు భాషలో 6వ తరగతి నుంచి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబరు 28లోగా సమర్పించాలని సూచించారు.

నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి

ఆసిఫాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితు లకు న్యాయం చేకూర్చాలనిఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాల యంలో మంగళవారం నెలవారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల విచా రణలో జాప్యం చేస్తే సహించేది లేదన్నారు. పోలీసు అధికారులంతా బాధ్యతగా వ్యవహ రించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది నిరంత రం గస్తీ కాస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసు కున్నారు. దీపావళి పండగ నేపథ్యంలో బాణా సంచా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పర్యవేక్షణ నిర్వ హించి ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగ కుండా చూడాలన్నారు. పోలీసు షీ టీంలు తనిఖీలు నిర్వహించి రద్దీ ప్రాంతాల్లో పర్యవే క్షించాలని సూచించారు.

కాలభైరవుడికి ప్రత్యేక పూజలు

రెబ్బెన, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం ఇందిరా నగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ శ్రీ మహం కాళి ఆలయంలో కాలభైరవుడికి మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి హారతు లిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ ప్రధానార్చకులు దేవర వినోద్ స్వామి ప్రసాద వితరణ చేశారు.

రైతులకు అవగాహన

కెరమెరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులకు పంటల సాగులో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. మండలంలోని కెరమెరి, గోయగాం, రింగన్‌ఘాట్, సుర్దాపూర్, ఆసిఫాబాద్ మం డలంలోని సాలెగూడ రైతులకు జైనూరు మండలంలోని పాట్నా పూర్ గ్రామంలో అమృత్ పద్ధతిలో సాగు చేస్తున్న పంట విధానా లపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజ యవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి అధితాంజలి, అధికారులు వినయ్, సీవీపీలు వసంత్‌రావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

సిర్పూర్(టి), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అస్లంబీన్ అబ్దుల్లా అన్నారు. మండ లంలోని నవేగాం గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు అస్లంబీన్ అబ్దుల్లా, కన్వీనర్ లలిత, నాయకులు షేక్ చాంద్ గ్రామంలో ఇంటింటా తిరిగి కాంగ్రెస్ హామీల బాకీ కా ర్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసగించిందని తెలిపారు.

ఘనంగా దమ్మ దీక్షా దివస్


నివాళులు అర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

వాంకిడి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మంగళవారం దమ్మ దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1956 అక్టోబరు 14న అంబేద్కర్ భారత దేశంలోని దాదాపు ఆరు లక్షల మందికి మహారాష్ట్రలోని చంద్రాపూర్ పట్టణంలో బౌద్ద దమ్మ దీక్ష ఇచ్చారని చెప్పారు. ఆ రోజు నుంచి దీక్షా దివస్‌గా నిర్వహిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్ఐ నాయకులు అశోక్, జ యరాం, విజయ్, రోషన్, శ్యాంరావు, రాజేశ్వర్, శ్యాంరావు, పెంటు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి


పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

సిర్పూర్(యు), అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో అదనపు త రగతి గదుల పనులు త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను మంగళవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు అదనపు తరగతి మంజూరు అయిందని పనులను ప్రారంభించి సకా లంలో పూర్తి చేయలని అధికారులను ఆయ న ఆదేశించారు. నూతన భవన నిర్మాణం కావాల్సిన స్థలాని పరిశీలించారు. పాఠశాల లో తాగు నీటి సమస్యపై అధికారులను ఆ డిగి తెలుకున్నారు. తాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో కృష్ణా రావును ఆదేశించారు. తాగు నీటికు విద్యా ర్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసు కోవాలన్నారు. సిర్పూర్(యు), లింగాపూర్ కేజీబీవీ పాఠశాలలలో ఉన్న నీటీ సమస్య ను సకాలంలో పరిష్కరించాలని అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదిలో కుర్చుని విద్యార్థులకు బోధ స్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు పాఠలు బోధించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రా వు, ఎంఈవో కుడ్మేత సుధాకర్, మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, మా జీ ఎంపీటీసీ ఆత్రం గోవింద్‌రావు, మాజీ సర్పంచ్ ఆర్క నాగోరావు, జేఈ శశిధర్, నాయకులు ఆత్రం నాగోరావు,సిడం సుబాష్, ఉపాధ్యా యుడు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

కాగజ్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వసాకె సాయి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్క రించటంతో ఎస్ఎఫ్ఐ సంఘం ముందు ఉంటుందన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్ర మంలోఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యుడు దీపక్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ని కలిసిన కోనప్ప


కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, అ క్టోబరు 14 (ఆంధ్ర జ్యోతి): మాజీ మంత్రి కేటీఆర్‌ను మంగళవారం హైద రాబాద్‌లో మాజీ ఎ మ్మెల్యే కోనేరు కోన ప్ప మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా సి ర్పూరు నియోకవ ర్గంలో ప్రస్తుత రాజ కీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై, పార్టీ అనుసరిం చాల్సిన విషయాలపై చర్చించారు.

అంబులెన్స్‌ల తనిఖీ

జైనూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలం కేంద్రంలో అంబులెన్స్‌లను మంగళవారం 108 జిల్లా మేనేజర్ మెరు గు నరేష్‌యాదవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మందులు, మెడిక ల్ పరికరాలు పరిశీలించారు. మండల ప్ర జలకు అందిస్తున్న సేవలను సిబ్బం దిని ఆడిగి తెలుసుకున్నారు కార్యక్రమం లో 108 మెడికల్ టెక్నీషియన్ రవి, పైల ట్ ఉదయ్, పరమేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

కాగజ్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో బుధవారం వినియోగ దారుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ని ర్వహిస్తున్న ఏడీఈ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమా నికి సీజీఆర్ఎఫ్ చైరపర్సన్ నారాయణ హా జరవుతున్నట్టు పేర్కొన్నారు. సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బీసీ జేఏసీ చైర్మన్‌గా రూప్నర్ రమేశ్


నినాదాలు చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్‌గా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేశ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో జేఏసీ కమిటీని ఎన్నుకు న్నారు. జేఏసీ చైర్మన్‌గా రూప్నర్ రమేశ్, జిల్లా కోఆర్డినేటర్‌గా ప్రణయ్, వైస్ చైర్మన్‌లుగా విశాల్, శ్రీనివాస్, జక్కయ్య, రవీందర్, దీపక్, రమేష్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌లుగా వెంకన్న, తిరుపతి, లహుకుమార్, మేరాజ్, బాలేష్, కార్తీక్, కిరణ్, గిరి, నాందేవ్, మారుతి, ఆసద్, ఉమేందర్ తదితరులను ఎన్నుకున్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య


కల్పన(ఫైల్)

తిర్యాణి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామంలో కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన సైతం శేఖర్‌కు తనకు వరుసకు మేనమామ బెల్లంపల్లి మండలం కన్నల గ్రామానికి చెందిన జాగిర్తి బాపు రెండో కూతురు కల్పన(28)తో 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కుమారుడు హర్షవర్ధన్(8), కూతురు సామాన్విత(6) ఉన్నారు. రెండేళ్లుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అంతకు ముందు తిర్యాణి పోలీసు స్టేషన్‌లో శేఖర్ ఫిర్యాదు ఇవ్వగా భార్యభర్తలకు కౌన్సెలింగ్ చేసి పంపించారు. అనంతరం మళ్లీ గొడవ కావడంతో కల్పన పుట్టింటికి వెళ్లి పోయింది. దీంతో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రి కల్పన పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కల్పన మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కల్ప తల్లి జాగిర్తి దేవక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కలచివేసిన చిన్నారుల చూపులు


మృతురాలి కుమారుడు హర్షవర్ధన్, కూతురు సామాన్విత

తమ తల్లి ఎటుపోయింది అంటూ కల్పన కొడుకు, కూతురు బంధువులను అడిగిన సంఘటన అక్కడ ఉన్న వారిని కలచివేసింది. అభం శుభం తెలియని పిల్లలు తల్లి ప్రేమకు దూరం అయ్యారని కల్పన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు దుఃఖసంద్రంలో మునిగారు. కాగా అల్లుడి వేధింపుల వల్లే కల్పన ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె తల్లిదండులు ఆరోపించారు. శేఖర్ రెండు సంవత్సరాల నుంచి తమ కూతురిపై అనుమాసం పెంచుకొని తరచూ గొడవ పడుతూ ఉండేవాడని చెప్పారు. కల్పన తమ ఇంటికి చేరుకుంటే కోర్టు, పోలీసు స్టేషన్ నుంచి నోటీసులు పంపిస్తానని భయభ్రాంతులకు గురి చేసేవాడని తెలి పారు. పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేశామని, వారి తీర్పు మేరకు తమ కూ తురికి నచ్చ చెప్పి తిరిగి కాపురానికి పంపించామని చెప్పారు. అల్లుడి వేధింపుల వల్లే తమ కూతురు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నదని తెలిపారు.

350 గ్రాముల గంజాయి పట్టివేత

భీమారం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గోపతిరాజా బిల్డింగ్ వద్ద 350 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్టు శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, భీమారం ఎస్ఐ శ్వేత తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. సంఘటన స్థలానికి వెళ్లగా పోలీసులను చూసి వారు పారిపోతుండగా పట్టుకున్నామన్నారు. గంజాయి సేవిస్తున్న భీమారం మండలానికి చెందిన దుర్గం సంజయ్, సెగ్గెం విజయ్‌కుమార్, పొలవేని రాజేందర్, కరీంనగర్‌కు చెందిన కుక్కల అరవింద్, అనేమోల శేఖర్‌ను పట్టుకున్నామన్నారు. మరో ఇద్దరు నిందితులు అంజి, లింటు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 350 గ్రాముల గంజాయి, ఓ కారు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామ న్నారు. గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను విచారించగా తమకు ఇందారం గ్రామానికి చెందిన అంజి, శ్రీరాంపూర్‌కు చెందిన లింటు గంజాయి అమ్మారని తెలిపారు. ఇందులో నుంచి కొంత గంజాయి తాగి మిగితాది డబ్బులకు విక్రయిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా, రవాణా చేసిన, అమ్మినా కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

పోషక లోప నివారణ.. ఆరోగ్య రక్షణ


పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు

- మాతా శిశు సంరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు
- పోషణ్ అభియాన్ మాసోత్సవంలో ఐసీడీఎస్ అధికారుల కార్యాచరణ

రెబ్బెన, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మాతా శిశు సంరక్షణతో పాటు ఆరోగ్య వంతమైన నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం ఏటా పోషణ్ అభియాన్ మాసోత్సవాన్ని నిర్వహిస్తోంది. జిల్లాలో ఉన్న 1,005 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. అక్టోబరు 31 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఐసీడీఎస్ అధికారులు కార్యాచరణ రూపొందించారు. అధికార గణాంకాల ప్రకారం జిల్లాలో బాలింతలు 2,373, గర్భిణులు 5,534, 0 నుంచి 3 నెలల శిశువులు 2,272, ఏడు నెలల నుంచి మూడేళ్ల పిల్లలు 19,799 ఉన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిషోర బాలికల్లో పౌష్టికాహారలోపాన్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 1 నుంచి అక్టోబరు 10 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నిర్వహణ కోసం ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలను జిల్లాలోని ప్రాజెక్టును పంపించారు. ఇందు కోసం అంగన్‌వాడీ సిబ్బంది అంతా సిద్ధం చేశారు.


రెబ్బెనలో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మొదటి దఫాలో

మొదటి దఫాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, పాలిచ్చే తల్లులతో పిల్లల పోషణపై సమావేశం నిర్వహిస్తున్నారు. పౌష్టికాహారం వంటలపై పోటీలు పరీక్షలు, పిల్లల ఎత్తు, బరువు చూడడం, ఆహారంలో చక్కెర, నూనె తగ్గించడం తల్లిదండ్రులతో పోషకాహార ప్రతిజ్ఞతలు, కథలు చెప్పడంతో పాటు స్థానిక ఉత్పత్తులపై అవగాహన స్థానిక వంటలను ప్రోత్సహించేలా చేస్తున్నారు. రెండో దఫాలో బిడ్డకు అందించే ముర్రుపాలు విశిష్టత, పిల్లల పోషణ తదితర అంశాలపై సమావేశాలు నిర్వహిస్తున్నారు. తల్లులతో పోషణ లోపం ఉన్న పిల్లల తల్లులతో అనుభవాలు పంచుకోవడం, చిరుధాన్యా లు, పండ్లు కూరగాయాలపై సమావేశాలతో అవగాహన కల్పిస్తున్నారు.

మూడో దఫాలో అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలకు ఆకలి పరీక్ష నిర్వహిస్తారు. రక్తహీనత, అధిక బరువుపై కిషోర బాలికలకు అవగాహన హెచ్‌బీ పరీక్షలు నిర్వహణ, అంగన్‌వాడీ కేంద్రాలు, యోగాసాధన పోషణ మిషన్ కార్యక్రమాలు చేపడుతున్నారు. నాలుగో దఫాలో మంచినీరు వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన ఆరు నెలల లోపు వయస్సు పిల్లలు, గర్భిణుల ఇళ్ల సందర్శన అవగాహన , తక్కువ చక్కెర ఉన్న పదార్థాల ప్రదర్శన ఒక సారి వాడిన నూనెపడేసేలా అవగాహన కల్పించనున్నారు. ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలను స్పష్టమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

భవనాల పరిశీలన

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం భవనాలను మంగళవారం అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. పట్టణంలోని కుమరం భీం చౌక్‌లోని బాల సముదాయాన్ని, గుండి రోడ్‌లో గల రెండు భవనాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో లోకేశ్వర్‌రావు, తహసీల్దార్ రియాజ్ అలీ, రహీముద్దీన్ ఉన్నారు.

జెండా ఆవిష్కరణ

చింతలమానేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబ్బా, బారెగూడ గ్రామంలో జ్యోతిబాపూలే జెండా వార్షికోత్సవాలలో భాగంగా మాలి కులస్తులతో కలిసి మాలి కులస్తుల ఉద్యమ పతాక జెండాను సంఘం అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పోశయ్య, సుధాకర్, రామయ్య, శంకర్, సుధాకర్, నానయ్య, మహేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వాలీబాల్ జోనల్ స్థాయి పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీజీటీడబ్ల్యూ ఆర్‌జేసీ బాలికల క్రీడా మైదానంలో బుధవారం అండర్-17 బాల బాలిక వాలీబాల్ జోనల్ స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించామని డీఈవో దీపక్ తివారి, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు క్రీడాకారులు అన్ని ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు.

కుంరం సూరుకు ఘన నివాళి

జైనూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగాం గ్రామంలో మంగళవారం ఆదివాసీలు కుంరం సూరు వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్ర హం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ ఆత్రం రమేశ్, కోలం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిడం రాజు, నాయకులు ఆత్రం భీంరావు, ఆత్రం రాజు, మాజీ సర్పంచ్ కుమ్ర శ్యాంరావు, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


కుంరం సూరు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆదివాసీలు

దాడి కేసులో నలుగురి అరెస్టు

జైపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దాడి కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ వేణుచందర్ అన్నారు. మంగళవారం జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీధర్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. వేలాల గ్రామంలో ప్యాగ రాజస మ్మయ్య, అతని అన్నదమ్ములకు 33 గుంటల భూమి ఉండగా ఇంకా ఎవరు పంచుకోలేదు. ఈ భూమి విషయంలో ప్యాగ రాజసమ్మయ్యకు, అతని అన్న సమ్మయ్య అతని కొడుకులు ప్యాగ సమ్మయ్య, ప్యాగ నగేష్, ప్యాగ మల్లేష్‌లతో కొద్ది రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఈ భూమిలో ప్యాగ సమ్మయ్య కొత్తగా ఇల్లు నిర్మించుకుంటుండగా రాజసమ్మయ్య భార్య మల్లక్క, కుమారులు శ్రీనివాస్, సంతోష్ వెళ్లి భూమిని పంచుకోలేదని, పంచుకున్న తర్వాత ఇల్లు కట్టుకోవాలని చెప్పారు. అనంతరం వారు వెళ్తుండగా ప్యాగ సమ్మయ్య, ప్యాగ నగేష్, ప్యాగ మల్లేష్, ప్యాగ లక్ష్మీ వారి కంట్లో కారం చల్లి కట్టెలు పారలతో దాడి చేశారు. దీంతో ప్యాగ రాజసమ్మయ్య జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. నిందితులు ప్యాగ సమ్మయ్య, ప్యాగ నరేష్, ప్యాగ మల్లేష్, ప్యాగ లక్ష్మిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు



వీసీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా మైనార్టీ, ఎస్సీ అభివృద్ధి అధికారులు

ఆసిఫాబాద్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, షెడ్యూల్ కులాలు, అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదివే షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పఠశాలల పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని చెప్పారు. వారికి అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతులను అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. సమస్యలు ఉంటే ఆయా పాఠశాలల యజమానులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని విద్యా సంవత్సరానికి ఎలాంటి ఆటంకం కలగకుండా కృషి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్, దోత్రే, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా మైనార్టీ అధికారి నదీమ్ అహ్మద్, ఎస్సీ అభివృద్ధి అధికారి మండల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో భాగంగా ఎంపికైన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్‌లతో రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సాదా బైనామా దరఖాస్తులు, వివిధ అభివృద్ధి పనుల కోసం సేకరించి భూములు, దేవాదదాయ, వక్ఫ్, సీలింగ్ భూముల వివరాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రహ దారులు, జాతీయ రహదారుల నిర్మాణాలలో ముంపుకు గురైన భూముల వివరాలు, ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్, సీలింగ్ భూములు, నిషేధిత జాబితాలో గల భూముల వివరాలతో స్పష్టమైన నివేదిక త్వరగా సమర్పించాలని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతీ దరఖాస్తునను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించాఅన్నారు. సంబంధిత వారసులకు, దరఖాస్తుదారుడికి నోటీసులు అందజేయాలని చెప్పాఉరు. దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనామా ప్రక్రియలో దరఖాస్తులకు సంబంధిత యజమానులకు నోటీసులు అందించాలని సూచిం చారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

బెజ్జూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండల కేంద్రంలో ఓ ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన నాలుగు క్వింటాళ్ల రేషన్ స్వాధీనం చేసుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్ తెలిపారు. సమాచారం మేరకు మంగళవారం రేషన్ బియ్యం నిలువ ఉన్న చోట ఆటోలో లోడ్ చేస్తుండగా ఆర్ఐ గోపాల్ వెళ్లే లోగా బియ్యం సంచులను పడేసి పారిపో యారని అన్నారు. విచారణ జరుపగా షేక్ తాజుద్దీన్ అనే వ్యక్తి బియ్యాన్ని ఉంచినట్లు తేలిందని తెలిపారు.

గ్రామాల్లో పులి కలకలం


పంట పొలాల్లో పులి పాదముద్రలు

భీమిని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చిన్నతిమ్మాపూర్, తంగళ్లపల్లి గ్రామాల శివారులో మంగళవారం పత్తి చేనులో పులి అడుగులు కలకలం రేపాయి. కూలీ పనులకు వెళ్లిన రైతులకు అక్కడక్కడ పత్తి చేనుల్లో పులి అడుగులు కనిపించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనకు గురయ్యారు. దీంతో వారు అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. సోమవారం సమీప మండలం దహెగాం మండ లంలో బీబ్రా, పెసరికుంట గ్రామ శివారుల్లో పత్తి చేన్లలో పులి సంచరిస్తుందని వార్తలు రావడంతో ఇది అదే పులని గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.

కార్మిక సంక్షేమంపై పట్టింపు కరువు


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి

శ్రీరాంపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థకు లాభాలు వస్తున్నా కార్మిక సంక్షేమంపై యాజమాన్యానికి పట్టింపులేదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. ఆర్కే 5 గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గతంలో ఉత్పత్తి సాధనకు ప్రోత్సాహకాలు ఇచ్చే వారని అన్నారు. ఇందులో భాగంగా దీపావళి సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్సులను ఇవ్వడం లేదన్నారు. కార్మికవాడల్లో పారిశుధ్య పనులు సాగడం లేదని, డిస్పెన్సరీలలో ఎల్-1 మందులు సరఫరా చేస్తున్నారన్నారు. నిధులు కేటాయించినట్లు చూపడమే తప్ప ఖర్చు చేయడం లేదన్నారు. కోల్ ఇండియాలో అన్ని సంఘాలు కార్మికుల సమస్యల సాధనకు కృషి చేస్తుంటే సింగరేణిలో గెలిచిన సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా మారి సమస్యలను గాలికి వదిలేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాంయతీగా పనిచేస్తున్న కార్మిక సంఘాలకు సభ్యత్వం ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు. కార్మికుల సభ్యత్వం లేకపోతే వేజ్‌బోర్డులో, ప్రభుత్వ యాజమాన్య సమావేశాల్లో ఆయా యూనియన్లకు ప్రాధాన్యం ఉండదని, తద్వారా కార్మికులకు దీర్ఘకాలిక నష్టం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మిడివెల్లి శ్రీనివాస్, సాయిల్ల శ్రీనివాస్, పిట్ కార్యదర్శి చిగురు లక్ష్మణ్, నాయకులు బట్టు సురేందర్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సింగరేణి కార్మికుల పిల్లలకు అవకాశం కల్పించాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జైపూర్‌లోని ఎస్టీపీపీలో ఏర్పాటు చేస్తున్న సీబీఎస్‌సీ పాఠశాలలు సింగరేణి కార్మికులు, అధికారుల పిల్లలకు 90 శాతం సీట్లు కేటాంంచాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా కోరారు. ఈ మేరకు వారు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ వెంకటాచారిని కలిసి వినతిప త్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీసీసీ సింగరేణి పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధన సిబ్బందికి జీవో నంబర్ 14 ప్రకారం 31 వేల రూపాయల వేతనం చెల్లించాలని కోరారు. ఇతర విద్యా సమస్యలను వినతిపత్రంలో పొందుపరిచారు. ఉన్నతాధికారులు దీన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.


వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

స్వదేశీ ఉత్పత్తులే నాణ్యతగా ఉంటాయి

రెబ్బెన, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్వదేశీ వస్తువులు నాణ్యతగా ఉంటాయని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గోలేటి సీఈఆర్ క్లబ్‌లో వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ఏర్పాటు చేసిన ఖాదీ మేళా స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాయితీ వివరాలు ఉద్యోగులకు స్పష్టంగా వివరించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ నాయకుడు తిరుపతి, ఎస్ఓటు జీఎం రాజమల్లు, ఏరియా ఇంజనీరు కృష్ణమూర్తి, డీజీఎం జ్వల్‌కు మార్ బెహరా, పర్సనల్ డిపార్టుమెంట్ హెచ్ఓడీ శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.



వారసత్వ ఉద్యోగాలు సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దే

శ్రీరాంపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో గతంలో ఉన్న యూనియన్లు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను టీబీజీకేఎస్ సాధించిందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. ఎస్‌ఆర్‌పీ 1లో నిర్వహించిన యూనియన్ సభ్యత్వ నమోదుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, నాయకులు పెట్టం లక్ష్మణ్, తిరుపతి రావు, పిట్ కార్యదర్శి వికాస్, తదితరులు పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను వృత్తి శిక్షణ అందించేందుకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమితి ద్వారా టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు మహిళలకు నేర్పిస్తున్నామన్నారు. శిక్షణ అందించేందుకు ఆయా కోర్సుల్లో నైపుణ్యం, పదో తరగతి, ఆపై విద్యార్హత కలిగిన మహిళలు(సింగరేణి ఉద్యోగుల డిపెండెంట్లు, భూ నిర్వాసితుల కుటుంబాలకు చెందిన వారు) 21వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

మానవత్వం చాటుకున్న సెక్యూరిటీ గార్డులు

శ్రీరాంపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో గాయపడిన తోటి సెక్యూరిటీ గార్డుకు మిగతా సెక్యూరిటీ గార్డులు ఆర్థిక సహాయం అందించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ విభాగంలో పనిచేసే ప్రైవేటు సెక్యూరిటీ గార్డు భాస్కర్ ఇటీవల విధులకు వస్తున్నాడు. ఈ క్రమంలో వీధి కుక్కలు వెంట పడడంతో ద్విచక్ర వాహనం బోల్తాపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చేరి చికిత్స పొందాడు. ఆర్థికంగా ఆదుకునేందుకు మిగిలిన ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు సమిష్టిగా జమ చేసిన 15 వేల 300 రూపాయలను ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి చేతుల మీదుగా మంగళవారం భాస్కర్‌కు అందించారు. కార్యక్రమంలో జమ్మేదార్లు కళ్యాణ్, శ్రీనివాస్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

‘బెస్ట్ అవైలబుల్’ విద్యార్థుల సంక్షేమానికి చర్యలు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్, అధికారులతో మాట్లాడారు. పాఠశాలల్లోని విద్యార్థుల సంక్షేమంపై కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమస్యలుంటే పరిష్కారం కోసం పాఠశాలల యాజమాన్యాలతో చర్చించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. బోధన, భోజనం, సౌకర్యాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈవో యాదయ్య, అధికారులు దుర్గాప్రసాద్, రాజేశ్వరి, పురుషోత్తం పాల్గొన్నారు.

దండారి దర్బార్ పోస్టర్ల విడుదల

కాసిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సల్పలవాగు వెంకటాద్రి ఆలయంలో ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించే దండారి దర్బార్ పోస్టర్లను సోమవారం అదాని సిమెంట్ కంపెనీ ప్రెసిడెంట్ బాల గిరిధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యుడు ఆడె జంగు మాట్లాడుతూ సంస్కృతిసంప్రదాయాల మధ్య జరిగే దండారీ దర్బార్‌కు సిమెంట్ కంపెనీ అన్నివిధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ప్రతి గిరిజన గూడెం నుంచి గిరిజనులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు సిడాం రాందాస్, పెంద్రం హన్మంతు, సోయం సూరు, ఆత్రం జంగు, మడావి ధర్మారావు, సిడాం రాజు , సిడాం రమేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

కాసిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి అన్నారు. మంగళవారం దేవాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తున్నామన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ ఉపసర్పంచు బోయిని తిరుపతియాదవ్, బీఆర్ఎస్ నాయకులు అగ్గి సత్తయ్య, మోటూరి వేణు, అజ్మీర తిరుపతి, పెంద్రం హన్మంతు ,ఏనుగు సుధాకర్‌రెడ్డి, సుమన్‌గౌడ్ పాల్గొన్నారు.

దండేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని నెల్కివెంకటాపూర్ సహకార సంఘం చైర్మన్ కాసనగొట్టు లింగన్న అన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో దండేపల్లిలో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అల్లంల సంతోష్, మాజీ ఉపసర్పంచ్ గోట్ల భూమన్న, నాయకులు గోళ్ల రాజమల్లు, లక్ష్మీనారాయణ, అఖిల్, లక్ష్మణ్, సత్తన్న, మల్లేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి



మాట్లాడుతున్న జడ్జి సాయికిరణ్

లక్షెట్టిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కసమల అన్నారు. పట్టణంలోని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు చదువుతో పాటు అన్ని పనుల్లో రాణించాలని సూచించారు. అనంతరం కళాశాల యాజమాన్యం జడ్జిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, ఏఎస్సై అన్వర్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

లింగాపూర్ ఆదర్శ వసతిగృహం

ప్రారంభమెప్పుడో..?



- ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని వైనం
- రూ. 1.25 కోట్లతో మోడల్ హాస్టల్ భవనం నిర్మాణం
- వసతులు లేకపోవడంతో విద్యార్థినులకు ఇబ్బందులు

దండేపల్లి అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టరు నిర్లక్ష్యమో, అధికారుల పట్టింపులేనితనమో కానీ విద్యార్థులకు శాపంగా మారింది. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా దండేపల్లి మండలం లింగాపూర్ మోడల్ హాస్టల్ భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లింగాపూర్‌లో మోడల్ హాస్టల్ భవనం నిర్మాణానికి 1.28 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హాస్టల్ భవనం గురించి పెద్దగా పట్టించుకోలేదు. దీంతో మోడల్ స్కూల్ విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు కలగానే మిగిలిపోయింది. ఐదేళ్ల క్రితం హాస్టల్ భవనం నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు.

ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు

లింగాపూర్ మోడల్ వసతి గృహంలో కేవలం 100 మంది విద్యార్థినులకు మాత్రమే అవకాశం కల్పించారు. అందులో ఇంటర్మీడియేట్‌కు మొదటి ప్రాధాన్యం, ఆ తరువాత పదో తరగతి వారికి అవకాశం ఉంటుంది. అప్పటికి వంద మంది నిండకపోతే కింది తరగతుల వారికి అవకాశం కల్పిస్తారు. కానీ హాస్టల్ భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో చాలా మంది విద్యార్థులకు ప్రయాణ భారంతో పాటు సమయం వృథా అవుతోంది. హాస్టల్ భవనం ప్రారంభించకపోవడంతో చాలా మంది విద్యార్థినులు మండలంలో దూర ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో, ఆటోలో పాఠశాల, కళాశాలకు ప్రతీనిత్యం వస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే హాస్టల్‌లో ఉంటే తమకు ఇబ్బందులు ఉండవని పలువురు విద్యార్థినులు తెలుపుతున్నారు. హాస్టల్ వసతి లేకపోవడంతో మోడల్ స్కూల్ అడ్మిషన్లపై ప్రభావం పడుతోంది.

ప్రారంభానికి ముందే శిథిలం..

2013లో ప్రారంభించిన హాస్టల్ భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగడంతో ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరుకుంది. వసతి గృహం కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు, లైట్లు చోరీకి గురైనట్లు సమాచారం. దీనికి తోడు భవనం చుట్టూ పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. మళ్లీ మరమ్మతులు చేయిస్తే తప్ప భవనం వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి లింగాపూర్ మోడల్ వసతి గృహాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

వెంటనే హాస్టల్‌ను ప్రారంభించాలి

ఎండీ ఆసియా అంజుమ్, ఇంటర్ ఫస్టియర్, మదాపూర్



ఆదర్శ పాఠశాల విద్యార్థినుల కోసం నిర్మించిన హాస్టల్ భవనాన్ని వెంటనే ప్రారంభించాలి. హాస్టల్ సౌకర్యం ఉంటుందన్న ఆశతో మోడల్ కళాశాలలో చేరితే ఏళ్లుగా ఇక్కడ నిర్మాణం పనులే జరిగాయి కాని ఇప్పటికీ హాస్టల్ భవనం ప్రారంభించలేదు. దీంతో ప్రతీరోజు ఆటోలో రావాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో తమపై ప్రయాణ భారం పడుతోంది.

నిధులు రాగానే మరమ్మతులు

బషీర్ ఈడబ్ల్యూడీ ఏఈఈ

లింగాపూర్ మోడల్ హాస్టల్ భవన మరమ్మతుల కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాము. ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆదేశాల మేరకు హాస్టల్ భవనం మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు తయారి చేసి పంపించాము. నిధులు రాగానే వాటికి మరమ్మతులు చేపట్టి హాస్టల్ భవనాన్ని వినియోగంలోకి తీసుకువస్తాం.

సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆందోళన

మంచిర్యాల క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం రాంనగర్‌లోని డింపి ఐటీఐలో సర్టిఫికెట్లు ఇవ్వాలని విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్టిఫికెట్లు యాజమాన్యం వద్ద ఉంచుకొని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విద్యార్థులు తమకు న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు చేరాల వంశి, చిప్పకుర్తి శ్రీనివాస్, జాగిరి రాజేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై కళాజాతా

కాసిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల నివారణ కోసం తెలంగాణ సంస్కృతి సారధి కళాకారులు మంగళవారం మండలంలోని చిన్నధర్మారం, కోమటిచేను గ్రామాల్లో కళాజాతా నిర్వహించారు. టీం కన్వీనర్ ముల్కల మురళీ, లచ్చన్న, రమేష్, పోశం, రాజతిరుపతి, కృష్ణ, నిరోష, సంధ్య, తస్లీమా సుల్తానా ఉన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందాలి

జన్నారం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీ, బాలింతలకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందాలని జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్‌ఖాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అటవిశాఖ టీడీసీ సెంటర్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్టు లక్షెట్టిపేట ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట సీడీపీవో రేష్మా, జన్నారం ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం అండర్- 14 బాలబాలికల ఎంపిక పోటీలు రెవెల్యేషన్ పాఠశాలలో నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్- 14 పోటీలకు సుమారు 500 పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఆదిలాబాద్ జిల్లా తరుపున రాష్ట్రస్థాయి సంగారెడ్డిలో జరిగే పోటీలకు హాజరవుతారు. కార్యక్రమంలో హనుమంత్‌రెడ్డి, రాంచందర్, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటు చోరీపై సంతకాల సేకరణ

జన్నారం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రోటిగూడలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఓటు చోరీపై సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు సోహేల్‌షా మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ చేసి గద్దెనెక్కిందన్నారు. ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. నాయకులు సత్తయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, సత్తన్న, భూమరెడ్డి, అశోక్, సాయి చరణ్, ఆనంద్, రాజేశ్ పాల్గొన్నారు.

బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి

5వ పేజీ తరువాయి

అరెస్టు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. తమ కార్యకర్తలకు బీజేపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, పార్టీ నాయకులను అన్యాయంగా కాంగ్రెస్ నాయకులు వేధిస్తే ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇక్కడ నుంచి రామగుండంనకు వెళ్లి సీపీని కలిసి బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతామని తెలిపారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్, రాష్ట్ర కార్యదర్శి భరత్‌ప్రసాద్, రాష్ట్ర నాయకులు సీతా రాంనాయక్, రావు పద్మ, కొయ్యల ఏమాజీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, నాయకులు గోమాస శ్రీనివాస్, దుర్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

- బీజేపీ నాయకుల మాటల యుద్ధం

మధుకర్ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన బీజేపీ నాయకుల్లో వర్గపోరు బట్ట బయలైంది. గోమాస శ్రీనివాస్, వెంకటేష్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. రాష్ట్ర అధ్యక్షుడి వద్ద కూర్చుండేందుకు ఇద్దరు పోటీపడగా ఈ క్రమంలో ఒకరిని ఒకరు ఒరేయ్ అంటే ఒరేయ్ అంటూ వాగ్వాదానికి దిగారు. వెంకటేష్ నేత చెంప పగు ల్తది అని అనడంతో గోమాస శ్రీనివా స్ బట్టలూడదీసి కొడతానని వెంకటేష్‌నేతను అన్నాడు. దీంతో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్ కల్పించుకుని ఇరువుర్ని సముదాయించాడు. దీంతో వివాదం సద్దుమణిగింది. ఈ విధంగా పరామర్శకు వచ్చి బీజేపీ నాయకులు ఒకరిని ఒకరు దూషించుకోవడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు

గోదావరిఖని: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అధికార దుర్వినియోగం పెరిగిందని, చిన్నస్థాయి కాంగ్రెస్ నాయకుల నుంచి ఎమ్మెల్యేల వరకు పోలీసులను రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారని, పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. మంగళవారం రామగుండం పోలీస్‌కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిసి మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఓటమి తప్పదని కాంగ్రెస్ నాయకుల్లో భయం పట్టుకుందన్నారు. దీంతో బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తూ తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పలువురు ఎమ్మెల్యేలు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. మధుకర్ కేసులో ఎఫ్ఐఆర్‌లో పేరున్న రుద్రభట్ల సంతోష్, గాలి మధుతో పాటు 13మందిని వెంటనే అరెస్టు చేయాలని, బాధ్యులైన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు.


సీపీ అంబర్ కిశోర్ ఝాకు వినతిపత్రం అందజేస్తున్న రాంచందర్‌రావు

ఆత్మహత్య కారకులపై చర్యలు తీసుకోవాలి


కోటపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

కోటపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల బీజేపీ అధ్యక్షురాలు పెద్దింటి స్వప్నపున్నంచంద్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన, ఆందోళన చేపట్టారు. ఈ సమయంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కోటపల్లిలో ఆగి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మహత్య కారకులను కాపాడుతున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి: వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మధూకర్ ఆత్మహత్యకు కారణమైన వారిని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆశ్రయం ఇచ్చి కాపాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మధూకర్ ఆత్మహత్య చేసుకొని మూడురోజులు గడుస్తున్నప్పటికీ పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడం సరైందికాదన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఒత్తిడి మేరకే ఇప్పటి వరకు నిందితులపై చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరి పి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డీసీసీ అధ్యక్ష పదవికి పోటాపోటీ

5వ పేజీ తరువాయి

పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఉండగా 12 సంవత్సరాల పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. టీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, స్టేట్ సెక్రెటరీగా పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. అలాగే పీసీసీ మెంబర్‌గా ఉన్న చెన్నూర్ నియోజకవర్గంలోని రామ కృష్ణాపూర్‌కు చెందిన మరో సీనియర్ నేత పిన్నింటి రఘునాథ్‌రెడ్డి కూడా డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నారు. ఆయనకు ఉమ్మడి ఆదిలాబాద్ యూత్ జిల్లా అధ్యక్షుడిగా, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, పీసీసీ కార్యదర్శిగా పని చేసిన అనుభవం ఉంది. బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి మరో సీనియర్ నేత, మాజీ జడ్పీటీసీ కారుకూరి రాంచందర్ కూడా డీసీసీ పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నారు.

నేటి నుంచి పరిశీలకుల పర్యటన..

డీసీసీ పదవుల భర్తీ నేపథ్యంలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు ఏఐసీసీ పరిశీలకుల బృందం జిల్లాలో పర్యటించనుంది. ఆశావహుల నుంచి బృంద సభ్యులు నేరుగా దరఖాస్తులు స్వీకరించనుండగా, ముఖ్య కార్యకర్తలతో సమావేశాల ఏర్పాటు, ప్రజలతోనూ మమేకం కానున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల నుంచి డీసీసీ అభ్యర్థుల గురించి వాకబు చేయనున్నట్లు సమాచారం. డీసీసీ అధ్యక్షులు పార్టీలో ప్రత్యేక భూమిక పోషించనున్న నేపథ్యంలో పదవుల భర్తీని పీసీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. టీపీసీసీ, ఇతర ముఖ్య సమావేశాలకు డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కానుండటంతో పాటు రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలోనూ కీలక పాత్ర పోషించనున్నట్లు పీసీసీ అధ్యక్షుడు ప్రకటించారు. దీంతో డీసీసీ అధ్యక్షపదవి ప్రతిష్టాత్మకంగా మారింది.

‘టీబీ ముక్త్ భారత్’ను సద్వినియోగం చేసుకోవాలి

భీమిని, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి డివిజన్ క్షయవ్యాధి సూపర్‌వైజర్ శశికాంత్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు అనిల్ కుమార్, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ అధికారి జలపతి, హెల్త్ విజిటర్ ఇందిర, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, ఉమామహేందర్, పరిమళ, మీనా, పద్మ, లక్ష్మీ, ఆశా కార్యకర్తలు వసంత, రజిత, సుజాత పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, నెలలు గడిచినా వారికి రావాల్సిన బిల్లులు ఇవ్వడం లేదన్నారు. వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16,17 తేదీల్లో ఎంఈవో కార్యాలయాల ఎదుట ధర్నా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, దేవదాస్, రఫియా, సరిత, లక్ష్మి, వరలక్ష్మి, అరుణ, తార, ఓదెమ్మ, దుర్గక్క, గట్టక్క, సత్తక్క, సవిత, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


విద్యార్థినికి ప్రశంస పత్రం, షీల్డ్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయులు

బెల్లంపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన నాయిని శ్రీజ అనే విద్యార్థినిని జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆవునూరి అంజయ్య తెలిపారు. ఇటీవల జరిగిన అండర్-19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో అత్యంత ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, పీడీ బాబురావు ప్రశంస పత్రంతోపాటు షీల్డ్ అందజేసి సన్మానించారు.

పద్మల్‌పురి కాకో ఆలయంలో దండారి సందడి


సాంప్రదాయ నృత్యం చేస్తున్న మహిళలు, అమ్మవారిని దర్శించుకుంటున్న కోట్నాక తిరుపతి

దండేపల్లి అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పద్మల్‌పురి కాకో ఆలయానికి ఆదివాసీలు తరలి వచ్చి అమ్మవారికి ఆదివాసీలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూల నుంచి మంగళవారం వందలాదిమంది గిరిజనులు కుటుంబ సమేతంగా కాకో అమ్మవారిని దర్శించుకున్నారు. దీపావళి పండుగ ముగిసే వరకు గిరిజన సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. గిరిజనులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి జలాభిషేకం చేసేందుకు గిరిజనులు డప్పువాయిద్యాలతో గుస్సాడీ వేషాధారణలు, నృత్యాలతో ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి కాకో అమ్మవారికి జలాభిషేకం చేశారు.

గిరిజన సంప్రదాయాలను కాపాడేది ఆదివాసీలే

గిరిజన సంస్కృతీసంప్రదాయాలను కాపాడేది ఆదివాసీలేనని తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండలం గుడిరేవులో పద్మల్‌పూరీ కాకో ఆలయంలో దండారీ గుస్సాడి వేడకుల సందర్భంగా మంగళవారం కాకో ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దరించుకున్నారు.

గుస్సాడి దర్బార్‌కు కలెక్టర్, డీసీపీలకు ఆహ్వానం

దండేపల్లి మండలం గుడిరేవులో పద్మల్ పూరీ కాకో ఆలయంలో ఈ నెల 17 శుక్రవారం నిర్వహించే గుస్సాడి దండారీ దర్బార్ ఉత్సవానికి రావాలని కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం మంచిర్యాలలో కలిసి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొమురం హన్మంత్‌పటేల్, నిర్వాహకులు కనక జంగు, ఆత్రం జలపతి, సోయం జంగు, మధు ఉన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పరిశీలన

మందమర్రిరూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను తహసీల్దార్ సతీష్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఇళ్లలోకి వెళ్లి లబ్ధిదారులు నివసిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించిందన్నారు. లబ్ధిదారులు ఇళ్లలోనే నివసించాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జైపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని మిట్టపల్లిలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 150 మందికి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందించారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మాజీ సర్పంచు లక్ష్మణ్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

బెల్లంపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నిరుపేద దళిత విద్యార్థుల భవిష్యత్‌తో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఐక్యవిద్యార్థి సంఘాల నాయకులు చిప్ప కుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ అన్నారు. మంగళవారం పట్టణంలోని కళాశాలల ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30వేల మందికిపైగా దళిత విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వీరందరికి అలవెన్స్ పథకం ద్వారా విద్యను అభ్యసిస్తున్నప్పటికి వారికి ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో పడుతోందన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల ద్యార్థులను తరగతులకు అనుమతించడం లేదని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఐక్యవిద్యార్థి సంఘాల నాయకులు

రహదారికి మరమ్మతులు చేపట్టాలి

బెల్లంపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నుంచి కొత్త బస్టాండ్ వరకు రహదారికి మరమ్మతులు చేయించాలని కోరుతూ మంగళవారం ఎంసీపీఐయూ నాయకులు రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ మాట్లాడుతూ రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా ప్రజాప్రతినిధు లు, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో రమేష్, రాహుల్, శ్రీనివాస్, సందీప్ పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

భీమారం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును మండల కేంద్రంలోని ఆవడం ఎక్స్‌రోడ్డు వద్ద బీజేపీ నాయకులు మంగళవారం కలిసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రాజేష్ యాదవ్, మల్లేష్, శంకర్, దుషాంత్, సమ్మగౌడ్, సతీష్, జనార్ధన్, మల్లేష్, చంద్రయ్య, విజయ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును మందమర్రి మండల బీజేపీ సీనియర్ నాయకులు దేవరనేని సంజీవరావు, డీవీ దీక్షితులు తదితరులు కలిశారు.

తాండూర్: ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును కలిసి ఆటో డ్రైవర్లు వినతిపత్రం అందించారు. తమ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్‌పాషా, గాజుల ముకేష్‌గౌడ్, రవి, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
మంచిర్యాల
జిల్లా వార్తలు
బుధవారం 15 అక్టోబరు 2025



డీసీసీ అధ్యక్ష పదవికి పోటాపోటీ

- దరఖాస్తులు ఆహ్వానిస్తుండడంతో పెరుగుతున్న సంఖ్య
- జిల్లాలో తెరపైకి వస్తున్న పలువురు సీనియర్ల పేర్లు
- అధిష్ఠానం మద్దతు కోసం ఆశావహుల ఆరాటం
- మంత్రులు, ఎమ్మెల్యేలతో టచ్‌లోకి ముఖ్య నేతలు
- రేపటి నుంచి జిల్లాలో పర్యటించనున్న అబ్జర్వర్ల బృందం



మంచిర్యాల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ జిల్లా కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి కోసం ముఖ్య నేతల మధ్య పోటీ నెలకొంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ త్వరలో డీసీసీ పదవులు భర్తీ చేసేందుకు సన్నద్ధం అవుతుండటంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. డీసీసీ పదవి కోసం ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలో పదవుల నియామకం చేపట్టనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో పదవులు ఆశించి భంగపడ్డ నేతలు, జిల్లా స్థాయిలో పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడ్డ ముఖ్య నాయకులకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని, త్వరలో నామినేటెడ్‌తో పాటు పార్టీ పదవుల కేటాయింపు ఉంటుందని అధిష్ఠానం ప్రకటించడంతో ఆ పార్టీ క్యాడర్‌లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. దీంతో పదవులు ఆశిస్తున్న నాయకులు ఎమ్మెల్యేల ద్వారా పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. డీసీసీ పదవిని జిల్లాలోని శాసనసభ్యులకే ఇవ్వాలని గతంలో పార్టీ సూత్రప్రాయంగా నిర్ణయించినప్పటికీ, ఇతర ముఖ్య నేతలకే ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో డీసీసీ పదవుల అంశం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

సత్తా ఉన్న నాయకులకే...

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష నియామకం కోసం పీసీసీ ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించింది. ఈ క్రమంలో డీసీసీ పదవిని ఆశిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు జిల్లాలో పర్యటిస్తున్న ఏఐసీసీ పరిశీలకులను కలిసి దరఖాస్తులు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఇప్పటికే సూచించారు. దీంతో జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు, క్రియాశీలకంగా ఉన్న వారు దరఖాస్తు సైతం చేసుకున్నారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ ఉన్నారు. రెండు పర్యాయాలుగా ఆమె పదవిలో ఉన్నారు.

జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో పార్టీ కోసం కష్టపడ్డ పలువురు సీనియర్ నాయకులు ఉండగా, వారంతా ప్రస్తుతం ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేల కనుసన్నల్లో పయనిస్తున్నారు. దీంతో స్వతహాగా డీసీసీ పదవిని అలంకరించే స్థాయి గల వ్యక్తుల కోసం అధిష్ఠానం అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన పలువురు సీనియర్ల జాబితాను ఇప్పటికే తెప్పించిన అధిష్ఠానం వారితో దరఖాస్తు కూడా చేయించినట్లు తెలుస్తోంది.

పదవి ఎవరిని వరించేనో?

డీసీసీ పదవి కోసం జిల్లాలోని మూడు నియోజక వర్గాల నుంచి పలువురు సీనియర్లు పోటీ పడుతున్నారు. మంచిర్యాల నియోజక వర్గం నుంచి ప్రస్తుత అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మరోమారు డీసీసీ పదవిని అలంకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు పర్యాయాలు పదవిని అలంకరించిన ఆమెకు క్యాడర్‌ను ఏకతాటిపై ఉంచారన్న పేరు ఉంది. ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటారనే పేరు ఉంది.

ప్రస్తుతం పదవిని అలంకరిస్తున్న కొక్కిరాల సురేఖనే మరో మారు కొన సాగించవచ్చుననే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే సురేఖ ఇప్పటికే రెండుసార్లు డీసీసీ అధ్యక్షురాలిగా పనిచేసినందున మళ్లీ ఆమెకే ఇవ్వకపోవచ్చుననే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు కేవీ ప్రతాప్ కూడా ఉన్నారు. ఆయన మంత్రి గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ వారికి మద్దతుగా ప్రచారంలో కూడా పాల్గొన్నారు. ప్రతాప్ తనదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. అలాగే చెన్నూరు నియోజక వర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

మిగతా 7వ పేజీలో



బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు


మధుకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాంచందర్‌రావు

వేమనపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిని పోలీసు అధికారులు తక్షణమే అరెస్టు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని నీల్వాయి గ్రామంలో మధుకర్ కుటుంబాన్ని పరామర్శించారు. మధుకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుకర్ రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతున్నందున ఓర్వలేక ఇక్కడి కాంగ్రెస్ నాయకులు కక్షగట్టి తప్పుడు కేసులు బనాయించడం, విచారణ పేరిట పోలీసులు తీవ్ర వేధింపులకు గురి చేయడంతోనే మధుకర్ ఆత్మహత్య చేసుకున్నట్లు స్పష్టమవుతుందన్నారు. బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకుల వేధింపులకు భయపడద్దని, భవిష్యత్‌లో ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా పోరాడి ఎదుర్కోవాలని కోరారు. ఎదురొడ్డి పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. మధుకర్ ఆత్మహత్యకు కారకులైన ఎఫ్ఐఆర్‌లో ఉన్నవారందర్నీ పోలీసులు వెంటనే

మిగతా 7వ పేజీలో




లక్షెట్టిపేటలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట/హాజీపూర్ అక్టోబరు, 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట పట్టణం, హాజీపూర్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ధనిక తేడా లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో సకల సదుపాయలు కల్పించడంతో పాటు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. హాజరు శాతం ఎప్పటికప్పుడు పరిశీలించాలని గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి కారణాలు తెలుసుకోవాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

జాతీయ రహదారి విస్తరణ వేగవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభావిత గ్రామాల్లో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్‌కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాల్లో అవార్డుల జారీని వేగవంతం చేయాలని, రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

జిల్లాలోని రైసుమిల్లులకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో రైసు మిల్లర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు సన్నాహాలు చేస్తుందని, ఈ నేపథ్యంలో సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.







ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి


పనులను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు

జైపూర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు ఆదేశించారు. మంగళవారం మండలంలోని రామారావుపేట, మిట్టపెల్లి గ్రామాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. తడి, పొడి చెత్త వేరు చేయాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్డులో కంపోస్టు ఎరువును తయారు చేయాలన్నారు. అనంతరం ఈజీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. ఎంపీవో శ్రీపతి బాపురావు, సిబ్బంది ఉన్నారు.

అందరి సహకారంతోనే వందశాతం అక్షరాస్యత

కాసిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అందరి సహకారం తోనే మండలంలో వంద శాతం అక్షరాస్యత సాధించామని వయోజన విద్యా జిల్లా అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 22 గ్రామాల్లో అక్షరాస్యతతో పాటు మహిళకు వృత్తి విద్య శిక్షణలో భాగంగా కుట్టు మిషన్‌లో శిక్షణను ఇచ్చామన్నారు. కుట్టు మిషన్ నేర్చుకున్న వారికి పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారిని అర్హత సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. మధ్యలో చదువు మానేసిన వారు చదువుపై ఆసక్తి ఉంటే టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల కోసం ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం రాజ్‌కుమార్, జాబ్స్ ఏపీఎం రాంచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

